VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd No. H/VJ/47

విశాలాంధ్ర

Phone 70447 8

సంపుటి 24 సంచిక 101 | విజయవాడ 17—7—74 బుధవారం | 4 పేజీలు 18 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
నెలకు	రు. 5-40	రు. 6-00
3 నెలలకు	16-20	18-00
6 నెలలకు	32-40	35-00
ఏంవత్సరమునకు	64-80	70-00

ఆదివారంతో సహా దినపత్రిక 18 పైసలు

గుణము పొడుపు
లక్షలాదులు సద్వినియోగించు
ఆధారంము పాకెట్టు తీపు ఉమ్ము
నంజల్ గూడు పండ్రపొడి
I.O.L.C. బ్రదర్స్ యొక్క ప్రసిద్ధి: పండ్లసంకటములను అణచును
నమ్మకమైన ఆయుర్వేద ఔషధములు
అతిమధుర్ నరముల బలవృద్ధి టానిక్
ఓజోలా ఆరోగ్యమును వృద్ధిపరచును
ఒంగోలు మలకా తైలము
మా ఏజెంట్లుగా నుండుట మీ కిష్టమేనా !!

ఇదీలోకం

"ఈరోజుల్లో పోలీసుదాడులు నల్లమందు, గంజాయికోసం కాదండీ. నక్సలైట్లకోసం."

రాష్ట్రపతి ఎన్నిక కార్యక్రమం

న్యూఢిల్లీ, జులై 16

ఆగస్టు 17 న జరుగనున్న రాష్ట్రపతి ఎన్నికల కార్యక్రమాన్ని ఎన్నికల కమిషన్ నేడు ప్రకటించింది. ఈ కార్యక్రమం ప్రకారం జులై 30 వ తేదీ లోపల నామినేషన్ వేయవచ్చు. మరుసటిరోజు నామినేషన్ పరిశీలన జరుగుతుంది. ఆగస్టు 2 వ తేదీలోపల నామినేషను ఉపసంహరించుకోవచ్చు.

రాజ్యసభ సెక్రటరీ జనరల్ శ్రీ యస్. యం. బెర్జీని రిటర్నింగ్ ఆఫీసరుగానూ, అసిస్టెంటు రిటర్నింగ్ ఆఫీసరుగా రాజ్యసభ అయిందు సెక్రటరీ భలేరావును ఎన్నికల కమిషన్ నియమించింది.

ముస్లిమ్‌లీగ్ నాయకుని నిష్క్రమణ

కొచ్చిన్, జులై 16

రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి తమ పార్టీ యింకా ఏ నిర్ణయానికి రాలేదని ముస్లిమ్‌లీగ్ అధ్యక్షుడు ఇబ్రహీంసులేమాన్ సైట్ నేడు యు. యస్. ఐ. విలేకరితో అన్నారు.

ఆర్డినెన్సు రద్దుకై డిమాండ్

రక్షణశాఖ ఉద్యోగుల ఫెడరేషన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, జులై 16

ఇటీవల కేంద్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు ను ఉపసంహరించుకో వలసిందిగా అఖిల భారత రక్షణశాఖ ఉద్యోగుల సమాఖ్య నేడు డిమాండ్ చేసింది.

ఆర్డినెన్సును రద్దుగా మార్చేందుకు ప్రభుత్వం జరిగినట్లయితే క్రీడ పరిణామాలు సంభవించగలవని ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ ఎస్. ఎమ్. బెర్జీ, సహాయ కార్యదర్శి శ్రీ కె. జి. శ్రీవాస్తవా ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో హెచ్చరించారు.

పార్లమెంటు వర్షాకాల సమావేశాలలో యీ ఆర్డినెన్సుపై చర్చ జరిగే సందర్భంలో యితర కేంద్ర ప్రభుత్వోద్యోగుల ట్రేడ్ యూనియన్ల సహకారం కోరుతామని ఫెడరేషన్ ప్రకటనలో పేర్కొన్నది.

కంపెనీ డివిడెండ్ పై దారి చేసిన ఆర్డినెన్సును పిట్టుబడిదారులకు ప్రయోజనం కలిగించేలా సవరించటాన్ని ఆ ప్రకటనలో గర్హించారు.

ప్రధాని భోపాల్ రాక

భోపాల్, జులై 16

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, యీ రోజు ఉదయం యిక్కడకు చేరుకున్నారు. ఆమెతోపాటు కేంద్రమంత్రులు శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, ఎ. పి. షిండే లున్నారు. బైరాసర్ విమానాశ్రయంలో గవర్నర్ సత్యనారాయణసిన్హా, ముఖ్యమంత్రి పి. సి. సేథీ, యితర ముఖ్యులు ఆమెకు స్వాగతం చెప్పారు.

కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ శంకరదయాళ్ శర్మకూడా విమానాశ్రయానికి హాజరయ్యారు. ప్రధాని రాజ్‌భవనకు వెళ్లారు.

భారత ప్రతినిధివర్గం బెల్‌గ్రేడ్ రాక

బెల్‌గ్రేడ్, జులై 14

భారత రక్షణోత్పత్తి శాఖ ప్రతినిధి వర్గం పరిశీలనకు చేయవలసిన రక్షణోత్పత్తి శాఖ మంత్రి శ్రీ శ్రీ నారాయణ్ పుష్పా ఈ ప్రతినిధివర్గం యుగోస్లావియాలో వారం రోజులపాటు పర్యటిస్తుంది.

సైప్రస్ స్వాతంత్ర్య పోరాటానికితోడ్పాటు

అగ్ర రాజ్యాలకు, మిత్ర దేశాలకు మకారియోస్ విజ్ఞప్తి

ఎథెన్స్, జులై 16

స్వాతంత్ర్యం, సర్వతంత్ర స్వతంత్రప్రతిపత్తి, ప్రజాతంత్ర హక్కులకోసం, గ్రీస్ నియంతృత్వానికి లొంగిపోకుండా పుండేందుకు సైప్రస్ ప్రజలు కొనసాగిస్తున్న పోరాటాన్ని బలపరచవలసిందిగా అగ్ర రాజ్యాలకు, అన్ని మిత్రదేశాలకు, శాంతికాముకులైన అన్ని దేశాల ప్రజలకు అధ్యక్షుడు మకారియోస్ చేసిన విజ్ఞప్తిని, స్వతంత్ర సైప్రస్ రేడియో ప్రసారం చెయ్యగా, యిక్కడ మానిటర్ చెయ్యబడింది.

పాఫోస్‌లో యిప్పటికీ తన అనుయాయులు అధీనంలోవున్న గ్రీక్ భాషా రేడియో కేంద్రం లుండి మకారియోస్ ఇంగ్లీషులో పై విజ్ఞప్తి చేశారు.

సైప్రస్ దీవిలోని దక్షిణ ప్రాంతంలో వున్న రెండవ పెద్దపట్టణం యిస్పటికీ మకారియోస్ అనుకూల సాయుధ దళాల చేతిలోనే వున్నట్లు ఆ రేడియో తెలిపింది.

టాస్ ప్రకటన

మాస్కో, జులై 15

సైప్రస్‌ను విభజించి, నాటోకూటమి స్థావరంగా చేసేందుకై సైప్రస్‌లో అభివృద్ధి విరోధక శక్తులు అధికారాన్ని హస్తగతం చేసుకున్నాయని నేడు టాస్ వార్తా సంస్థ తెలియజేసింది.

సైప్రస్ దీవిని విభజించి, దానిని నాటో స్థావరంగా తయారు చెయ్యడమే సైప్రస్‌లో హానిస్టులు అధికారాన్ని హస్తగతం చేసుకోవటానికై అభివృద్ధి విరోధక శక్తులు, వారి ప్రధాన సలహాదారులు కొనసాగించిన కార్యకలాపాలలోని ప్రధాన ఉద్దేశమని తెలిపింది.

సైప్రస్ పరిస్థితిపై వార్తా సంస్థలు అందజేసిన రిపోర్టులు ఆధారంగా న్యూయార్క్ టైమ్‌లైన్‌తో అక్కడనుండి పంపిన డిస్పాచ్‌లలోటాస్ వార్తాసంస్థ పై వ్యాఖ్యానం చేసింది.

సైప్రస్ దీవిపై గ్రీక్, టర్కీల మధ్య మామూలు సంబంధాలు నెలకొల్పేందుకై యిటీవల తిరిగి ప్రారంభించబడిన చర్చలను వ్యతిరేకించిన శక్తులే యీ కుట్ర జరిపాయని టాస్ తెలిపింది. నాటో సైనిక కూటమిలోను, దాని రహస్య కార్యకలాపాలలోను సంబంధాలున్న శక్తులే మకారియోస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని నిర్ణయించుకున్నాయనికూడా తెలిపింది.

సైప్రస్‌లో నాటోకూటమి స్థావరాన్ని నెలకొల్పే పరిస్థితి కలదనీ, దానిపై అందోళన వ్యక్తంచేస్తూను సోవియట్ యూనియన్ దాదాపాలం క్రిందటే ప్రకటించింది

ఐరాస ప్రతినిధి వ్యాఖ్య

సైప్రస్ ప్రభుత్వాన్ని కూలదోసిన తర్వాత, అధ్యక్షుడు మకారియోస్ ఏమయ్యారో తమకు సమాచారం అంద లేదని ఐరాస ప్రతినిధి నేడు ప్రకటించారు.

మకారియోస్ సైప్రస్‌లోని ఐరాస శాంతి రక్షణదళం రక్షణ కోరినట్లు వార్తలు వచ్చాయని, కాని ఆ వార్తలు యింతవరకు ధృవీకరింపబడలేదనీ, ఐరాస దళ నాయకుడు మేజర్‌జనరల్ డి. ప్రేమచంద్ (భారత్)రద్దు నుండి నేటి మధ్యాహ్నానికి ఒకే ఒకసారి సమాచారం అందిందని అన్నాడు.

ఐరాసలో టర్కీ ప్రతినిధి ప్రకటన

సైప్రస్‌లో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గ్రీస్‌తో ఏకీభావం ప్రకటించినట్లయితే, అప్పుడు ప్రమాదకర పరిస్థితి ప్రారంభం అవుతుందని ఐరాసలో టర్కీ ప్రతినిధి ఉస్మాన్ ఓల్కే తెలియజేశారు.

అంకారా నుండి తనకు ఎట్టి సమాచారం అందక పోయినప్పటికీ యీ తిరుగుబాటుతో అక్కడి టర్కీ ప్రజలకు సంబంధం లేనందువలన, అక్కడి టర్కిష్ ప్రజల ప్రాణాలను, ఆస్తులకు ఎట్టి నష్టం సంభవించనంతవరకు సైప్రస్ తిరుగుబాటుపై భిన్నాభిప్రాయం కలిగివుండనని ఆయన తెలిపారు.

సైప్రస్‌లోని 20 శాతం అంటే 7 లక్షల మంది టర్కిష్ ప్రజలు తిరుగుబాటుతో ఎట్టి సంబంధం లేకుండావుండాలని కోరుకున్నట్లు చెప్పారు

సైప్రస్ స్వాతంత్ర్యాన్ని రక్షించడం టర్కీ బాధ్యతఅనీ, అందుచేత అవసరమైతే సైప్రస్ పరిణామాలలో జోక్యంచేసుకునే హక్కును టర్కీకి కలదనీ అన్నారు.

ఈ దశలో సైప్రస్ పరిణామాలలో కలగ చేసుకోవలసిందిగా ఐరాసను ఎవరూ కోరలేదని తాను భావించడంలేదని ఐరాసలో సైప్రస్ రాయబారి జెనాన్ లోసిడ్స్ రూబర్ విలేకరికి చెప్పారు.

ఐ. రా. స. ప్రతినిధి వ్యాఖ్య

నికోసియాలోని అధ్యక్ష భవనంవద్ద పోరాటం జరుగుతోందనీ, అప్పటికే మూసివేయబడిన అంతర్జాతీయ విమానాశ్రయంవద్ద కాల్పులు వినబడ్డాయనీ చెప్పాడు. నికోసియాలో ఇంకా టికి వెళ్ళేందుకై ఐ. రా. స. సైనికులకు ఎంతో కష్టమౌతుందని అన్నాడు.

నికోసియాలో ఐ.రా.స. దళంలో ఎవరూ మరణించలేదనీ, వారిని అక్కడినుండి వైదొలగ వలసిందిగా ఎటువంటి ప్రతిపాదన రాలేదని ప్రతినిధి చెప్పాడు. మధ్యాహ్నంవరకూ ఏ దేశమూ భద్రతా సంఘం సమావేశం జరపవలసిందిగా కోరలేదు.

అమెరికా ప్రకటన

సైప్రస్ స్వాతంత్ర్యానికి తన సుద్దతు వుంటుందని అమెరికా నేడు పునరుద్ఘాటించింది.

సైప్రస్ స్వాతంత్ర్యాన్ని, భౌగోళిక సమగ్రతను, రాజ్యాంగపరమైన ఏర్పాట్లను అలవరచడమే అమెరికా విధానమనీ, యితర దేశాలు కూడా అదే విధానాన్ని అలవరచాలనీ అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కిసింగర్ అధ్యక్షతన సైప్రస్ సమస్యపై జరిగిన విదేశాంగ శాఖ సమావేశం అనంతరం, విదేశాంగశాఖ ప్రతినిధి తెలియజేశారు.

తిరుగుబాటులో విదేశీ జోక్యం ఉందా అన్న ప్రశ్నకు ఆ ప్రతినిధి సమాధానం యివ్వడానికి నిరాకరించాడు.

తిరుగుబాటులో మకారియోస్ తనిపోయారో లేదో తెలియదని అన్నాడు

నేటి ఉదయం వాషింగ్టన్‌లోని సైప్రస్ రాయబారి నికోస్ డిమిట్రియస్ కిసింగర్ కోర్కెపై, అయనను కలుసుకున్నారు.

నేటి మధ్యాహ్నం విరామ సమయంలో డాక్టర్ కిసింగర్‌తో పోలియట్ రాయబారి అనాటోలీక్రామిస్ సైప్రస్ పరిణామాలపై

(మిగతా 2 వ పేజీలో)

బిటన్‌తో సంయుక్త జోక్యం

టర్కీ ప్రతిపాదన

అంకారా, జులై 16

సైప్రస్‌లో బ్రిటన్‌తో కలసి టర్కీ సంయుక్త చర్య తీసుకోవాలని వాంఛిస్తున్నట్లు, టర్కీ నేడు ఒక ప్రకటన చేసింది.

విన్న సైప్రస్‌లో జరిగిన తిరుగుబాటు పై టర్కీ, బ్రిటన్‌తో సమాలోచనలు జరిపేందుకు చూస్తున్నట్లు యిటీవల మంత్రివర్గం, సైనికాధికారులు పలుసార్లు సమావేశాలు జరిపిన అనంతరం, వదూదార మంత్రి ఓర్హాన్ బర్గిజీ చెప్పారు.

సైప్రస్ దేశాన్ని ఎన్నాళ్ళు చేసిన సందర్భంగా 1960 వ సంవత్సరంలో బ్రిటన్‌తో కుదుర్చుకున్న ఒప్పందంలోనికి మరొకటి బ్రిటిష్ ప్రభుత్వం యెడల టర్కీ కొన్ని డిమాండ్లు పెడుతుందని అయన అన్నారు.

సైప్రస్ దీవిలో యథాతథ స్థితిని నెలకొల్పేందుకు జోక్యం చేసుకునేందుకు టర్కీ, గ్రీసులకు బ్రిటన్ ఆ ఒప్పందం ప్రకారం హక్కు కలగచేసింది.

సంయుక్త చర్యకు బ్రిటన్ నిరాకరించిన, 1960 ఒప్పందం మేరకు జోక్యం చేసుకోవటానికి టర్కీకి హక్కు వుందని అయన అన్నారు.

సహకార సంఘాల చట్టానికి సవరణ

శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 16

సహకార సంఘాల్లోని లోపాలను తొలగించి, ఎన్నికల పద్ధతి మార్పుచేయడానికి సహకారసంఘాల చట్టానికి సవరణ తెచ్చే విషయమై పరిశీలిస్తున్నట్లు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సహకార శాఖామంత్రి శ్రీ జక్కిన సుబ్బారావు తెలిపారు.

సవరణ ఆమోదించిన తరువాతనే సహకారసంఘాల ఎన్నికలు జరుగుతాయని తెలిపారు

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రశ్నకు సమాధానం చెబుతూ 6 రాష్ట్ర స్థాయిసంస్థలలో పాలు 44 స్పెషల్ ఆఫీసర్ల పాలనలో వున్నాయని తెల్పారు.

ప్రస్తుతమున్న చట్టంప్రకారం సభ్యుల సంఖ్యనుబట్టి జనరల్ బాడీసమావేశాలను కాన్స్టిట్యూషన్‌గా విభజించే అవకాశం కలదని తెల్పారు. కాన్స్టిట్యూషన్సును అయా ప్రాంతాలలో లేదా ఇతర ప్రాతిపదికలపై విభజించేందుకు వీలుగా చట్టాన్ని సవరించాలని సహకార సంఘాల రిజిస్ట్రార్ సూచిస్తూ తెలియచేశారని, ఆ ప్రతిపాదన పరిశీలనలో వుందని తెలిపారు.

అవసరమైతే, విధుల దుర్వినియోగంపైనా విచారణ పూర్తి అయ్యాక, చట్టాన్ని సక్రమంగా సవరించిన తరువాత ఎన్నికలు జరిపాలని శ్రీవేములవాడ శ్రీకృష్ణ కోరారు.

రాష్ట్ర స్థాయి సహకార సంస్థల మాజీ చైర్మన్ శ్రీ పి. ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర సమగ్ర భూకౌలు క్రింద భర్తీచేసిన మెట్టభూములను తెలపాలని శ్రీ వరదా సత్యనారాయణ కోరారు.

ఈ దశలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు జోక్యం చేసుకొని వారు మంత్రులకంటే ఎక్కువ అర్థచేశారని అన్నారు.

మంత్రి ఇచ్చిన జాబితా పెద్ద జాబితా అని చెప్పగా స్పీకర్ జోక్యం చేసుకొని కొన్ని ఉదాహరణలు చెప్పాలని తెలపమన్నారు.

అప్పుడు మంత్రి ప్రదేశ్ కోఆపరేటివ్ సెంట్రల్ మార్కెటింగ్ బ్యాంకు అధ్యక్షులు శ్రీ చంద్రశేఖరరెడ్డి రు. 3,59,553, ప్రదేశ్ ఎపిస్ బ్యాంక్ చైర్మన్ శ్రీ కాసు వెంకటరెడ్డి రు. 2,66864, హైదరాబాద్ హ్యాండ్ లూమ్సు చైర్మన్ శ్రీ కొండా లక్ష్మణ్ రు. 1,84,548, ప్రదేశ్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ చైర్మన్ రు. 1,160.41 లు. ఇచ్చుకోగలరని తెలిపారు.

శ్రీ యమ్ నాగిరెడ్డి అడిగిన మరో ప్రశ్నకు సమాధానంచెబుతూ, తిరువళివట్టణ కోఆపరేటివ్ స్టోర్సు మూతపడిందని, అది రద్దు అయ్యే దశలో వుందని అన్నారు.

ఇందుకు కారణాలను వివరిస్తూ, చాలా కాలం నుండి ఈ స్టోర్సు నష్టంలో నడుస్తున్నదని తెలిపారు. సభ్యులు దుర్వినియోగంవల్ల స్టోర్సు అల్వాలో లోటు ఎక్కువగుందని స్టోర్సు వ్యవహారాల్లో మేనేజిమెంటు ఆసక్తి చూపలేదని తెలిపారు.

ఆహార కార్పొరేషన్‌పై శాసనసభలో విమర్శ

హైదరాబాద్, జులై 16

భారత ఆహార కార్పొరేషన్ నిర్వహణ నిజ శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో కూడా తిరిగి విమర్శకు గురైంది.

శ్రీ పి. శ్రీరామమూర్తి, శ్రీ పి.హెచ్. పట్టాభిరామారావుల ప్రశ్నకు ముఖ్యమంత్రి పరిపాలనా శాఖ మంత్రి శ్రీ వల్లూరి బసవరాజు ముఖ్యమంత్రితరపున సమాధానమిస్తూ సేకరణ ధరను, బోనస్ ధరను మార్చ పుట్టు లేదనీ ఆహారకార్పొరేషన్ రవాణా, విక్రయ వర్జీలు, లాభాలు, రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన ఖర్చులు, అమ్మకంపన్ను, అర్బన్‌లెవీపన్ను, రిడైరెక్ట్ లాభాలు మొత్తం వున్నాయన్నారు.

రాష్ట్రంపై పన్నులతో సహా, కొత్త పన్నులేగాక, అమ్మకంపన్ను మినహాయించి ఆహారకార్పొరేషన్ క్రింద ధరల ప్రకారం నియంత్రణ సేకరిస్తున్నదని మంత్రివివరించారు.

ఐ. ఇ ట 1971 రకం సేకరణధర రు. 134.20, విక్రయధర రు. 130.31, మసూరి, హంస, అగన్నాథ, జి. ఇ. టి 24 రకం సేకరణధర రు. 119.99, విక్రయ ధర రు. 147.18. "జయ" రకం సేకరణధర రు 109.31 విక్రయ ధర రు. 132.12

క్వింటాలుకు రు. 7 రిటైల్ వ్యాపారులకు లాభం వుంటుంది.

రాష్ట్రానికే పరిమితమైన నియంత్రణ అమ్మకంపై ప్రభుత్వం పన్ను ఎందుకు వసూలుచేయాలి? ఆహార కార్పొరేషన్ అంత పెద్ద లాభం ఎలా తీసుకొంటుంది? అని శ్రీ పంతా సత్యనారాయణ, శ్రీ ఎ. శ్రీరాములు ప్రశ్నించారు. అది లాభం కాదని, యితర ఖర్చులపై తీసుకొనే మొత్తం మాత్రమేనని మంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని యిటీవల సేకరించిన నియంత్రణ నేరుగా మిల్లర్ల నుండి సేకరించి ఆసరుపు ధర్జీలు వసూలు చేయకుండానే నేరుగా డిపోలకు విక్రయం చేసినట్లు శ్రీ శ్రీకృష్ణకు చెప్పారు.

అవినీతికి పాల్పడిన రోడ్డురవాణా అధికారులపై చర్యలు

శాసనసభలో మంత్రి వివరణ

హైదరాబాద్, జులై 16

1971 సెప్టెంబరులో విజయవాడలో జరిగిన రద్దు వేలంపాటలో అవినీతికి పాల్పడ్డారని ఆరోపణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు ట్రాన్సుపోర్టు కార్పొరేషన్ అధికారులు 7 గురిని సస్పెండ్ చేసినట్లు, మరికొందరిని దూర ప్రాంతాలకు బదిలీ చేసినట్లు నేడు శాసన సభలో రవాణా శాఖామంత్రి శ్రీ పొక్కాంరావు తెలియజేశారు

(ఉన్నుల అల్యూమినియం, 60 ఉన్నుల స్ప్రింగ్‌ప్లేట్ రద్దు వేలంపాట జరిగినట్లు రికార్డులలో చూపగా, పై అధికారులు అనుమానించి విచారించగా 18 ఉన్నుల అల్యూమినియం, 70 ఉన్నుల స్ప్రింగ్ ప్లేటు వేలంలో అమ్మినట్లు వెల్లడైంది.

ఈ విషయాన్ని శ్రీమతి ఈశ్వరీబాయి శాసనసభలో ప్రశ్నించారు.

నల్లడబ్బు - దొంగనిల్వలు

బొంబాయి జులై 16

కొత్తగా ప్రభుత్వం ద్రవ్యోల్బణ నిరోధక చర్యలు తీసుకొనున్నందున గుత్తదారులు, పారిశ్రామికవేత్తలు, ఉత్పత్తిదారులు తమ సరకులను పెద్దయెత్తున దొంగ నిల్వలను చేయడం ప్రారంభించారు

ప్రభుత్వం ఎట్టి చర్యలైనా తీసుకోబోయే ముందే అన్ని రకాల వస్తువులను సేకరించడం ప్రారంభించారు. ఎస్టేట్లకు, పిట్టలవైన కొనుగోలుకు వారు ఇంకా ఎక్కువ ప్రాధాన్యం యిస్తున్నప్పటికీ అత్యవసర పదార్థాలకు కూడా యిస్తున్నారు వారు అధిక ప్రాధాన్యం యిస్తున్నారు.

ఇటువంటి వాటిలో ఆహారధాన్యాలు, నూనెలు, వనస్పతి, పంచదార, కిరసనాయిలు, పాలపొడి, సబ్బులు, బట్టలు, శిమ ఆహారం వున్నాయి

మొత్తం సేకరణ, ఆహారధాన్యాలవంటివీ కార్యక్రమాలు గుప్తధనం మూలంగా మోసంగా విపరీతమయ్యాయి. కొత్తగా చుట్టిన నోటుల సేకరణ విధానం కూడా అరాసుపాలైంది.

"ఉన్నులో కొద్దీ గుప్తధనం కలిగిన ఆహార ధాన్యాల వ్యాపారస్తులు నిల్వలను దాచేయడానికి ఆ గుప్తధనాన్ని రైతులను అందజేసినందుకుగాను ఎంతైనా అధికంగా నీయులు 6 మిలియన్ ఉన్నులు సేకరించవలసి ఉండగా 2 మిలియన్ ఉన్నుల కంటె ఎక్కువ ప్రభుత్వం సేకరించక పోవడంలో ఆశ్చర్యమేమీ లేదు.

నూనెలు, వనస్పతిలో ఈ గుప్తధనం మూలంగా 'గందరగోళం' ఎప్పుడుతున్నది. ఈ సంవత్సరం వేరుశనగపంట ఎక్కువగా ఉన్నప్పటికీ, వేరుశనగ నూనెమాత్రం కొంతగానుంది. వనస్పతి ఉత్పత్తిదారులు తమ ఉత్పత్తి అసలేమీలేనప్పటికీ, రహస్యంగా మాత్రం ఉత్పత్తి జరుగుతూనేవుంది. అయితే బ్లాక్ మార్కెట్‌లో మాత్రం హెచ్చుగా దొరకుతూంది.

పంచదార రవ పిసుగుతూన్నందున అది కూడా దొంగనిల్వల పట్టీలో చేరుతున్నది. పంచదారపైన గుప్తధన ప్రభావం పంచదార్నిచ్చేదంటే ఉత్పత్తి అధికమవుతున్నప్పటికీ అధికమవుతున్న ధరలు మాత్రం తగ్గుముఖం పట్టడంలేదు.

దాదినేయడం మూలంగానే కిరసనాయిలు కొరత ఎర్పడింది. బొగ్గు పదార్థాలు, బియ్యం, పప్పులు, చేపలు, ఎస్.టి.యు.సి, కార్మికులకు కూడా పంపిణీ అయితే అయనలో ఎ. పి. టి. యు. సి కూడా సంప్రదిస్తుందని శ్రీ శ్రీనివాసరావు తెలిపారు.

అస్సాం, అరుణాచల ప్రదేశ్‌లలో వరదల ఉధృతి

గౌహతి, జులై 16

వరదవాహక ప్రాంతాలలో గత 4 రోజులుగా జరిపిన వర్షాలకారణంగా అస్సాం, అరుణాచల ప్రదేశ్‌లలోని బ్రహ్మపుత్ర, దాని ఉపనదులు పొంగి వరదల ఉధృతి పెరిగింది.

వరదనీరు పలుచోటులను, ప్రజల నివాసాలను, కొన్ని చోట్ల పంటలనుకూడా ముంచెత్తటంతో అనేక ప్రాంతాలలో రోడ్డు రవాణా స్తంభించి పోయినట్లు అధికారి వార్తలు తెలియజేస్తున్నాయి

ఎగువ అస్సాంలోని దిబ్రూగఢ్, సిబసాగర్ చోట్ల బ్రహ్మపుత్ర ప్రమాద స్థాయిని దాటింది.

దిరిడిహింగ్, పాగ్లాదియా, దికి, నోనాలలో నీటి ప్రవాహపుత్ర ఉపనదులు కూడా నేడు ప్రమాద స్థాయిని దాటి పోయాయి

శివరామన్ నాయకత్వాన కమిటీ

న్యూఢిల్లీ, జులై 16

భారత విమానయాన సంస్థల కేంద్ర కమిషన్ ఏర్పాటుపై సూచనలు యివ్వడానికి ప్రణాళికా సంఘం సభ్యులు శ్రీ డి. శివరామన్ నాయకత్వాన కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఒక కమిటీని ఏర్పాటుచేసింది.

ఈ కమిటీ మూడు నెలలలోపల తన నివేదికను సమర్పిస్తుంది.

భారత అర్థశాస్త్రవేత్త ప్రొఫెసర్ ముల్లర్ గౌరవార్థం జులై 15న తంతి తపాలా శాఖ విడుదలచేసిన రూపాయి తపాలాబిళ్ళ

ఫకృద్దీన్ చండీఘర్ రాక

చండీఘర్, జులై 16

రాష్ట్రపతిపదవికి పోటీపడ్డున్న కాంగ్రెస్ అభ్యర్థి ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ యీ రోజు ఉదయం యిక్కడకు చేరుకున్నారు.

ఆయన పంజాబ్, హరియానాల శాసన సభ్యులను కలుసుకుంటారు.

పోలీసు రాజ్యంగా ఆంధ్రప్రదేశ్ : శాసనసభలో శ్రీ రజబలి విమర్శ

హైదరాబాద్, జులై 16

మంత్రివర్గంలోని వ్యూహర్ దాదాపుగా యాస్వామ్యవర్గాల వత్తాసుతో ఆంధ్రదేశం పోలీసు రాజ్యంగా మారుతున్నదని కమ్యూనిస్టునేత ఉన శాసనసభలో విమర్శించాడు.

పోలీసు శాఖకోసం అయిదు శాఖల పద్దులపై చర్చను ముగిస్తూ మన రాష్ట్రంలోని అనేక గ్రామాల పరిస్థితులను, సంఘటనలను ఒకసారి పరిశీలిస్తే యిది పోలీసుల రాజ్యం అని అనుకోవలసివస్తుందని దీనికి కావలసిన రుజువులు, ఉదాహరణలు ఎన్నో వున్నాయని శ్రీ రజబలి అన్నారు.

ముఖ్యంగా పల్లెసీమలో ధనాఢ్యవర్గాలు పేద ప్రజానీకంపై దాడులకు పోలీసులు వత్తాసు యిస్తున్నట్లు తెలిపారు.

శ్రీ వెంగళరావు పోలీసు మంత్రిగా

మిగతా 3 వ పేజీలో

హరిజనుడి హత్యపై దర్యాప్తు

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, జులై 16

అమ్మం జిల్లా దెందుకూరు గ్రామంలో హరిజన యువకుడి హత్యపై పౌర నిరోధక శాఖ గురువారంనే దర్యాప్తు జరిపిస్తున్నామని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో చెప్పారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రజబ్‌అలీ, శ్రీ రామకర్ణ ప్రసేన్‌పెట్టిన వాయిదా తీర్మానానికి ఆయన సమాధానమిచ్చారు. హత్య చేయబడిన వ్యక్తి శవం రైలుకట్ట పక్కన పడివుందని, అతను గాయాలవల్ల చనిపోయినట్లు శవపరీక్షలో తేలిందని ముఖ్యమంత్రి చెప్పారు.

అంతకుముందు శ్రీ రజబ్‌అలీ ప్రసంగించారు. పోలీసులు ఎవరిచెప్తున్నా హరిజనుణి రాత్రిపూట తంపేసి, రైలు ప్రమాదంలో చనిపోయాడని ప్రజలు తలగిండ దానికి రైలుకట్టదగ్గర పడేశారు. ఆ విందు తుల్జీ ఎట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు. పోలీసు ఎదాది అమ్మంపాలెంలో యిలా ఒక హరిజనుణ్ణి హత్యచేశారు. పోలీసులు పూర్తిగా ధనాఢ్య వర్గాలకు వత్తాసుగా పనిచేస్తున్నారు" అని విమర్శించారు.

కర్నూరీ ఠాకూర్ అరెస్టు

పాట్నా జులై 16

ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్‌ను గతరాత్రి దుర్గావర్ధ అంతరంగిక భద్రతా చట్టంక్రింద అరెస్టుచేసినట్లు పాట్నా ప్రకటన నేడు తెలిపింది.

శాసనసభకు రాజీనామాచేసిన పార్టీ నాయకుడు బాబూలాల్ శాస్త్రి కూడా ముజఫర్‌పూర్‌లో అరెస్టుచేశారు

అంతరంగా అగిన విక్రమాదిత్య

బొంబాయి, జులై 16

న్యూయార్క్ నుండి వస్తున్న ఎయిర్ ఇండియా బోయింగ్ 747 విక్రమాదిత్య నేడు కాంట్రాక్ట్ విమానాశ్రయంలో అర్ధంతరంగా దిగింది.

ఎనుబుక్కు పైన్ బద్దలవడంతో అది దిగాల్సి వచ్చింది

పార్టీసారథిగా జైన్ భేటి

న్యూఢిల్లీ, జులై 16

షేక్ అబ్దుల్లా మంత్రివర్గాన్ని పైకెత్తి ప్రభుత్వ నాయకుడు మీర్జాఅఫ్‌జల్‌బేగ్ నేడిక్కడ శ్రీ జి. పార్థసారథితో కాశ్మీర్ సమస్యపై మూడు గంటలపాటు చర్చించారు.

ముంత్రుల సంతకాలతో మాత్రమే పత్రాలు

శాసనసభలో స్పీకర్ రూలింగ్

హైదరాబాద్, జులై 16

తత్సంబంధమైన మంత్రుల సంతకాలు జరగకుండా ఎలాంటి పత్రాలను సభాపీఠం మీదకు తీసుకురావద్దని ఆంధ్రప్రదేశ్ శాసన సభ సెక్రటేరియట్‌కు స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి సూచించారు.

శ్రీయుతులు శ్రీనివాసులురెడ్డి, సి.పి.ఐ. రావుల పాయింట్ అప్ ఆర్డర్‌పై ఆయన రూలింగ్ యిస్తూ గతంలో రూలింగ్ యిచ్చి వున్నాకూడా, యిప్పటికీ మంత్రుల సంతకాలు లేకుండానే పత్రాలు పేడికమీదకొస్తున్నాయన్నారు.

అలాంటి పత్రాలుగానీ, ప్రకటనలుగానీ మంత్రుల సంతకాలతో మాత్రమే రావాలనీ, వారి తరపున ఏ అధికారి సంతకం చేయరాదనీ అన్నారు.

పోలీసు కాల్పులపై విచారణ

శాసనసభలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, జులై 16

అమ్మం జిల్లా పెంచికలపాడు గ్రామంలో పోలీసు కాల్పులపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి నేడు శాసనసభలో ప్రకటించారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ రజబ్‌అలీ, శ్రీ రామకర్ణ ప్రసేన్‌పెట్టిన వాయిదా తీర్మానానికి ఆయన సమాధానమిచ్చారు.

పోలీసు కాల్పులలో ఒకరు మరణించారని, ఇద్దరు గాయపడ్డారని ఆయన తెలిపారు.

శ్రీ వింత నరసారెడ్డిగారి నిర్యాణం

పూజ్యులైన మా తండ్రి శ్రీ వింత నరసారెడ్డిగారు జులై 10వ తేదీన పరమపదించారని బంధువులకు తెలియజేయడానికి చింతిస్తున్నాము

జననం : 13-1-1893

జులై 24వ తేదీన లేళ్లపోలులోని మా స్వగృహంలో సంవత్సరదినం జరుగుతుంది

ఇట్లు,

లేళ్లపోలు, 12-7-74. | వింత అప్పిరెడ్డి, వింత వెంకటరెడ్డి (

విశాలాంధ్ర

1974 జులై 17 బుధవారం

మాటలు కోట దాటినా గడపదాటని ఆచరణ

ఆర్థిక రంగంలో నానాటికీ తీవ్రతరమవుతున్న సంక్షోభ పరిస్థితులపై చర్చలు, సుదీర్ఘ తీర్మానాలు చేయడం కాంగ్రెస్ పార్టీకి ఉగ్గుతో పెట్టిన విద్య. కాగా ఆ తీర్మానాలను అమలు చేయడమొచ్చేసరికి అదే పరిగా కలాయించడమో. అది సాధ్యకాకపోతే అమలుచేస్తున్నట్లే చేసి ఆచరణలో తూట్లు పొడవడమోకూడా రివాజుగా వస్తున్నదే. పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితి, ద్రవ్యోల్బణం, గుప్తధనం, అదనపు వసర్ల నేకరణ మొదలగు అంశాలపై కాంగ్రెసు కార్యవర్గం తాజాగా రూపొందించిన "దశసూత్ర" కార్యక్రమం కూడా పై కోవలోదే. కాంగ్రెసు చిలకముందు ఢిల్లీ ఎ.ఐ.సి.సి.లో ప్రసుతం ప్రణాళికాశాఖ స్టేట్ మంత్రిగా వున్న శ్రీ మోహన్ ధారియాచే ప్రతిపాదించబడి ఆమోదింపబడిన 'దశ సూత్ర' కార్యక్రమానికి యిప్పటి దానికి సంఖ్యా పరంగా తప్ప యితర తాత్పర్యాలలోపించడం యాదృచ్ఛికం కాదు. ఆర్థికరంగంలో ప్రభుత్వ విధానాల్లో నానాటికి వ్యక్తమవుతున్న మితవాద, తిరోగమన ధోరణుల పరిధికి లోబడే ఈ వారాంతంలో జరిగే ఎ.ఐ.సి.సి. సమావేశంలో చర్చనీయాంశంగా రూపొందించబడిన కార్యవర్గ తీర్మానం యిలా వుండక మరో విధంగా వుంటేనే ఆశ్చర్యకరంగా వుండేది.

3600 పదాలతో కూర్చిన కాంగ్రెసు కార్యవర్గ తీర్మానంలో ఏకరువుపెట్టిన అనేక విషయాలు కొత్తవేమీ కావు. పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితికి సంబంధించిన శాసనం విషయంలో కేంద్రమే చేయాలని రాష్ట్రాలు, రాష్ట్రాలే చేయాలని కేంద్రం కొన్నేండ్లుగా పరస్పరం చేతులు విదుల్చుకొనడానికి బాధ్యత ఎవరిది? అలాగే అదనపు వసర్ల నేకరణ విషయంలో ప్రత్యేకించి ప్రణాళికా మంత్రి శ్రీ ధార్ తో సహా ప్రభుత్వ ప్రతినిధులు పదేపదే చెబుతున్నట్లు వ్యవసాయ రంగంలో గత నాలుగు ప్రణాళికా పెట్టుబడులవల్ల వ్యవసాయోత్పత్తుల ధరపరలవల్ల, అధికంగా లాభపడిన ధనాఢ్య వర్గాలనుండి వసర్లు రాబట్టడంలో అడ్డొస్తున్న దెవరు? ఇప్పుడొక్కొక్కటిగా రాష్ట్రాలలోని కాంగ్రెసు ప్రభుత్వాలు రాజ్ కమిటీ సిఫారసులు ఆచరణాత్మకం గావని, అమలులో యిబ్బందుల పేరిట తిలోదకాలివ్వడం చూస్తున్నాం. వ్యవసాయాదాయంలో దేశమంతటికీ అగ్రస్థానంలోవున్న పంజాబ్ ప్రభుత్వం తాజాగా రాజ్ కమిటీ సిఫారసులను ఎగనామం పలికింది. ఒకవైపు ప్రణాళికా వసర్ల సేకరణలో భూస్వాములు తమవంతు యివ్వడంలేదని శ్రీ ధార్ ప్రకటిస్తున్న సమయంలోనే పంజాబ్ ప్రభుత్వం పై నిర్ణయంచేయడం అంటేఅంతకన్నా కాంగ్రెస్ తీర్మానాలకు, ఆచరణకు కల అనుసంధానంపై నందర్భోచిత వ్యాఖ్య వుండబోదు.

ఆహార ధాన్యాల టోకు వ్యాపారం స్వాధీనం విషయంలో ఎ.ఐ.సి.సి. తీర్మానాన్ని బుట్టదాఖలా చేసేముందు కనీసం దాన్ని సంప్రదించడం అవసరమని కూడా భావించని కాంగ్రెసు కార్యవర్గం తాజాగా ప్రకటించిన దశసూత్ర కార్యక్రమంవల్ల ఎలాంటి ప్రయోజనం వుండదు. ద్రవ్యోల్బణ వ్యతిరేక చర్యల పేరిట యిటీవల పేద, మధ్య తరగతి శ్రమజీవులపై వేతన స్తంభన రూపంలో ప్రకటించిన దాడిని పై తీర్మానం సమర్థించిన విధమే దాని స్వభావాన్ని స్పష్టంగా తెలియచేస్తుంది.

"బ్లాక్ మనీ"ని బెటికిలాగకుండా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం అసాధ్యం

దేశంలో పోటీ ఆర్థిక వ్యవస్థను నడుపుతున్న సుమారు 15000 కోట్ల నుండి రు. 20000 కోట్ల వరకున్న గుప్తధనంతను విర్యూలింపనిదే ద్రవ్యోల్బణాన్ని, పెటిఅరికధరలను నివారించడం సాధ్యం కాదని, ఈ విషయాన్ని ప్రభుత్వం ఎంత మరగజాలి నప్పటికీ సామాన్య ప్రజల దృష్టి నుండి కడకు బూర్జువా ఆర్థిక నేత్రం, బూర్జువా పత్రికల దృష్టినుండి కూడా తప్పించలేకపోయిందనే వ్యక్తమౌతుంది.

వేతనాలను, డి. ఎ. ను స్తంభింపజేస్తూనూ, నామమాత్రంగా డివిడెండ్ల ఎంపికాన్ని పరిమితం చేస్తూనూ ప్రభుత్వం జారీ చేసిన ఆర్డినెన్సులపై టైమ్స్ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఎక్స్ప్రెస్, హిందూ మొదలైన పత్రికలు వ్యాఖ్యానిస్తూ బ్లాక్ మనీని వెలికితీయనిదే ద్రవ్యోల్బణాన్ని నిరోధించడం సాధ్యంకాదని హెచ్చరించాయి.

పత్రికల వ్యాఖ్యలు

హిందూ పత్రిక జులై 9 వ తేదీన వ్రాసిన సంపాదకీయంలో ఇలా తెలిపింది.

"బహిరంగ సరకులుండా చెలామణీలో ఉన్న డబ్బు ఒకవైపు కాదు ఇంకా కరకరలాడుతూ బ్లాక్ మనీ చెలామణి పాపం పెరిగినట్లు పెరుగుతూ వచ్చింది, బహిరంగ పరిచిన ఎక్కౌంట్ల మేరకు ప్రభుత్వానికి చెల్లించవలసినంత చెల్లించకుండా ఎగ్గొట్టుమారు రు. 1000 కోట్ల పన్నులను పెట్టుబడిదారీ వాణిజ్య వర్గాలు ఎగవేస్తున్నాయి. ఈ ఎగ వేసిన సొమ్ముంతా గుప్త ధనంగా మారుతుంది.

బ్లాక్ మనీ కేవలం నోట్ల రూపంలోనే ఉండి పోవడం లేదు. అది అనేక రూపాలు ధరించుతూ ఉంది. కరెన్సీ రూపంలోకాక బ్లాక్ మనీని సురక్షితంగా ఉంచుకోవడానికి బంగారం, నగలు, వజ్రాలు, భూమి, భవనాల రూపంలోకి మార్చుతున్నారు.

ఏటి విలువనుకూడాలిసేనిగానిమొత్తం గుప్తధనంపద ఎంతో గుప్తధనం లావాదేవీల ఆర్థిక వ్యవస్థలో ఎంత ముఖ్యమైన పాత్ర వహించుతున్నాయో తెలియదు.

దొంగవ్యాపారం దొంగనిల్వలు

ఇక పోగా కరెన్సీ రూపంలోవున్న బ్లాక్ మనీ కూడా వూరికే కూచోదుకదా! దొంగ వ్యాపారానికి ఇదిప్రధానపాదనంగాఉపయోగపడుతూ నిరంతరం వృద్ధి అవుతోంది. ఒక పారి కొంత సరకుకొని నిల్వచేసి అది అధిక ధరకు అమ్మిన తరువాత బ్లాక్ మనీ పెట్టుబడి రెండింతలు మూడింతలు అయి అది కూడా తిరిగి మొత్తం బ్లాక్ మనీలో కలుస్తూంది. ఇదే నేడు మా మార్కెట్ లో సరకును మాయంచేసి, కొరతను కల్పించి తద్వారా ధరలు పెరిగేటట్లు చేస్తున్న విషయం జగద్విదితం.

ఉదాహరణకు గోధుమ పేకరణ కార్యక్రమాన్నంతనూ బ్లాక్ మనీయే తల కిందులు చేసింది. దాదాపు 60 లక్షల టన్నుల గోధుమలను పేకరించాలని ప్రభుత్వం అనుకుంటే 20 లక్షల టన్నులు కూడా దక్కలేదు. మిగిలిన 40 లక్షల టన్నులను ఆహార ధాన్యాల వర్తకులు తమవద్దనున్న "బ్లాక్ కాదే" బ్లాక్ మనీతో కొని దాచి పేసిన విషయం బహిరంగ రహస్యం. అదేవిధంగా వనస్పతి, నంతదారు, పిల్లల ఆహారం, సబ్సిడీ, ఇడ్లీలు, కిరసనాయిలు పెద్ద మొత్తం కొని దాచిపేయబడినాయి. ఈ సరకులకు ఉత్పత్తి తక్కువై కొరత ఎక్కడిదా అంటే బ్లాక్ మార్కెట్ రేట్లకు ధారాళంగా దొరుకుతూనే వున్నాయి.

డాక్టర్ రంగనేకర్ తన మిన్నాళిప్రాయంలో వాంఛూ కమిటీ నివేదిక ఈ బ్లాక్ మనీ నిర్వర్తించుకున్న పోటీ ఆర్థికవ్యవస్థ గురించి వివరించడంలో విఫలమైందని విమర్శించారు.

డాక్టర్ రంగనేకర్ అందనాలను ఇట్టే ఈబ్లాక్ మనీలాగాదేనీకన్నా మొత్తం 14000వ కోట్ల ఉంటుందని అంచనా వేశారు. అయితే ఇది వ్యవసాయేతర రంగంలో అనగా పారిశ్రామికోత్పత్తి, వాణిజ్యం, రవాణా, సర్వీసు సరిక్రమంలో ఉన్న గుప్తధనం మాత్రమే.

వడ్డీ వ్యాపారంలోను, స్వయం వృత్తి దారుల వద్ద ఇతర అన్ని రంగాలలోను కలసి నేడు బ్లాక్ మనీ రు. 15000 కోట్ల నుండి రు. 20,000 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేయబడుతూంది.

ఇంత ఎక్కువ మొత్తంలో అంటే దాదాపు బహిరంగంగా చెలామణీలో ఉన్న డబ్బు ఎంత ఉన్నదో అంతకుమించి రహస్యంగా చెలామణీలో ఉన్నందు వలనే నేడు మన ఆర్థిక వ్యవస్థ ఇంత అల్లకల్లోలానికి లోనవుతుంది.

నిర్దిష్ట చర్యలు

ఈ గుప్త ధనాన్ని నిర్మూలించడానికి రు. 100 రూపాయల నోట్లను రద్దు చేయడం, నిర్లక్షిణ్యంగా దొంగవ్యాపారాన్ని దొంగ నిల్వలను పట్టుకోడానికి తన అధికారాన్ని ఉపయోగించడానికి బదులు ప్రభుత్వం 1963 లో గుప్త ధనాన్ని స్వచ్ఛందంగా వెల్లడించే పథకం అంటూ ప్రవేశపెట్టి అపహాస్యం పాలైంది. నిజానికి తారతమ్యాలు, అన్యాయస్తులు కొంతమంది వ్యాపారస్తులు మీద దాడులు జరిపి కొద్ది మొత్తాలు పట్టుకోవడం తప్ప గుప్త ధనాన్ని వెలికితీయడానికి నిర్దిష్ట చర్యలు ఏమీ తీసుకోలేదు.

పెద్దనోట్ల రద్దుతో పాటు బ్లాక్ మనీహవాలా దరించుకున్న పట్టణ ఆస్తులకు, ఆదాయాలకు పరిమితులు విధించడం అవసరం. వ్యవసాయదాయంపై పరిమితికూడా విధించి నప్పుడే గ్రామీణ ప్రాంతాలలో పై వర్గాల చేతుల్లో వెడు ఆహారంగా పోగుపడినధనాన్ని జాతీయ అవసరాలకు మళ్ళించడానికి వీలవుతుంది. బ్యాంకుల రుణ విధానం కూడా తుట్టా వ్యాపారాన్ని ప్రోత్సహించుతూంది. ఈవిధానం కూడా సమూలంగా మారాలి.

పెట్టుబడిదారీ, దూస్వామ్య వర్గాల వద్ద ఆహారంగా పేరుకుపోయిన ఈ గుప్తధనం వల్లనే దొంగ వ్యాపారం, దొంగ నిల్వలు దేశంలో విపరీతంగా పెరిగిపోయాయి వస్తు రూపంగానే ధరలు ఎన్నడూ తీరకుండా పెరిగిపోయాయి. స్థిరాదాయాలు కల్గిన మధ్య తరగతి, కార్మిక వర్గాల జీవితాలు తారుమారయాయి.

ఈ పరిస్థితుల్లో ద్రవ్యోల్బణ నిరోధం పేరుతో ప్రభుత్వం స్థిరాదాయాలు కల్గినవారి వేతనాలను, డి.ఎ.లను స్తంభింపజేయడానికి తద్వారా వారి జీవన స్థాయిని దెబ్బకొట్టడానికి పూనుకుంది.

పోటీ ఆర్థిక వ్యవస్థ నడుపుతున్న బ్లాక్ మనీని నిర్మూలించడానికి ప్రభుత్వం తర్కలు తీసుకోకుండా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం ఎన్నటికీ సాధ్యంకాదు. అప్పుడు కాని ధరలను స్థిరీకరించడం జరుగదు.

ధరలను స్థిరీకరించకుండా స్థిరాదాయాలు కల్గిన గ్రామీణ, మధ్య తరగతుల వేతనాలను స్తంభింపజేయడం అంటే వారి కడుపులు మాడ్చి స్వార్థపరవర్గాల దోపిడీకి జారిని గురిచేయడం మాత్రమే.

అందుచేతనే ప్రభుత్వం ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా దేశవ్యాపకంగా కార్మిక మధ్యతరగతి ఎదుగాసికం తీవ్ర ప్రతిఘటన లానికి లోనవుతుంది.

పరకాల పట్టాభిరామారావు

కలుస్తూంది. ఇదే నేడు మా మార్కెట్ లో సరకును మాయంచేసి, కొరతను కల్పించి తద్వారా ధరలు పెరిగేటట్లు చేస్తున్న విషయం జగద్విదితం.

ఉదాహరణకు గోధుమ పేకరణ కార్యక్రమాన్నంతనూ బ్లాక్ మనీయే తల కిందులు చేసింది. దాదాపు 60 లక్షల టన్నుల గోధుమలను పేకరించాలని ప్రభుత్వం అనుకుంటే 20 లక్షల టన్నులు కూడా దక్కలేదు. మిగిలిన 40 లక్షల టన్నులను ఆహార ధాన్యాల వర్తకులు తమవద్దనున్న "బ్లాక్ కాదే" బ్లాక్ మనీతో కొని దాచి పేసిన విషయం బహిరంగ రహస్యం. అదేవిధంగా వనస్పతి, నంతదారు, పిల్లల ఆహారం, సబ్సిడీ, ఇడ్లీలు, కిరసనాయిలు పెద్ద మొత్తం కొని దాచిపేయబడినాయి. ఈ సరకులకు ఉత్పత్తి తక్కువై కొరత ఎక్కడిదా అంటే బ్లాక్ మార్కెట్ రేట్లకు ధారాళంగా దొరుకుతూనే వున్నాయి.

డాక్టర్ రంగనేకర్ తన మిన్నాళిప్రాయంలో వాంఛూ కమిటీ నివేదిక ఈ బ్లాక్ మనీ నిర్వర్తించుకున్న పోటీ ఆర్థికవ్యవస్థ గురించి వివరించడంలో విఫలమైందని విమర్శించారు.

డాక్టర్ రంగనేకర్ అందనాలను ఇట్టే ఈబ్లాక్ మనీలాగాదేనీకన్నా మొత్తం 14000వ కోట్ల ఉంటుందని అంచనా వేశారు. అయితే ఇది వ్యవసాయేతర రంగంలో అనగా పారిశ్రామికోత్పత్తి, వాణిజ్యం, రవాణా, సర్వీసు సరిక్రమంలో ఉన్న గుప్తధనం మాత్రమే.

వడ్డీ వ్యాపారంలోను, స్వయం వృత్తి దారుల వద్ద ఇతర అన్ని రంగాలలోను కలసి నేడు బ్లాక్ మనీ రు. 15000 కోట్ల నుండి రు. 20,000 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేయబడుతూంది.

ఇంత ఎక్కువ మొత్తంలో అంటే దాదాపు బహిరంగంగా చెలామణీలో ఉన్న డబ్బు ఎంత ఉన్నదో అంతకుమించి రహస్యంగా చెలామణీలో ఉన్నందు వలనే నేడు మన ఆర్థిక వ్యవస్థ ఇంత అల్లకల్లోలానికి లోనవుతుంది.

నిర్దిష్ట చర్యలు

ఈ గుప్త ధనాన్ని నిర్మూలించడానికి రు. 100 రూపాయల నోట్లను రద్దు చేయడం, నిర్లక్షిణ్యంగా దొంగవ్యాపారాన్ని దొంగ నిల్వలను పట్టుకోడానికి తన అధికారాన్ని ఉపయోగించడానికి బదులు ప్రభుత్వం 1963 లో గుప్త ధనాన్ని స్వచ్ఛందంగా వెల్లడించే పథకం అంటూ ప్రవేశపెట్టి అపహాస్యం పాలైంది. నిజానికి తారతమ్యాలు, అన్యాయస్తులు కొంతమంది వ్యాపారస్తుల మీద దాడులు జరిపి కొద్ది మొత్తాలు పట్టుకోవడం తప్ప గుప్త ధనాన్ని వెలికితీయడానికి నిర్దిష్ట చర్యలు ఏమీ తీసుకోలేదు.

పెద్దనోట్ల రద్దుతో పాటు బ్లాక్ మనీహవాలా దరించుకున్న పట్టణ ఆస్తులకు, ఆదాయాలకు పరిమితులు విధించడం అవసరం. వ్యవసాయదాయంపై పరిమితికూడా విధించి నప్పుడే గ్రామీణ ప్రాంతాలలో పై వర్గాల చేతుల్లో వెడు ఆహారంగా పోగుపడినధనాన్ని జాతీయ అవసరాలకు మళ్ళించడానికి వీలవుతుంది. బ్యాంకుల రుణ విధానం కూడా తుట్టా వ్యాపారాన్ని ప్రోత్సహించుతూంది. ఈవిధానం కూడా సమూలంగా మారాలి.

పెట్టుబడిదారీ, దూస్వామ్య వర్గాల వద్ద ఆహారంగా పేరుకుపోయిన ఈ గుప్తధనం వల్లనే దొంగ వ్యాపారం, దొంగ నిల్వలు దేశంలో విపరీతంగా పెరిగిపోయాయి వస్తు రూపంగానే ధరలు ఎన్నడూ తీరకుండా పెరిగిపోయాయి. స్థిరాదాయాలు కల్గిన మధ్య తరగతి, కార్మిక వర్గాల జీవితాలు తారుమారయాయి.

ఈ పరిస్థితుల్లో ద్రవ్యోల్బణ నిరోధం పేరుతో ప్రభుత్వం స్థిరాదాయాలు కల్గినవారి వేతనాలను, డి.ఎ.లను స్తంభింపజేయడానికి తద్వారా వారి జీవన స్థాయిని దెబ్బకొట్టడానికి పూనుకుంది.

పోటీ ఆర్థిక వ్యవస్థ నడుపుతున్న బ్లాక్ మనీని నిర్మూలించడానికి ప్రభుత్వం తర్కలు తీసుకోకుండా ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం ఎన్నటికీ సాధ్యంకాదు. అప్పుడు కాని ధరలను స్థిరీకరించడం జరుగదు.

ధరలను స్థిరీకరించకుండా స్థిరాదాయాలు కల్గిన గ్రామీణ, మధ్య తరగతుల వేతనాలను స్తంభింపజేయడం అంటే వారి కడుపులు మాడ్చి స్వార్థపరవర్గాల దోపిడీకి జారిని గురిచేయడం మాత్రమే.

అందుచేతనే ప్రభుత్వం ఆర్డినెన్సుకు వ్యతిరేకంగా దేశవ్యాపకంగా కార్మిక మధ్యతరగతి ఎదుగాసికం తీవ్ర ప్రతిఘటన లానికి లోనవుతుంది.

గుంటూరుజిల్లా మార్కెటింగ్ సొసైటీ కుంభకోణం

దర్యాప్తుకై ప్రజా ప్రతినిధుల డిమాండ్

హైదరాబాదు, జులై 15

గుంటూరుజిల్లా మార్కెటింగ్ సొసైటీ నిర్వహణ గత ఐదు సంవత్సరాలుగా చాలా లోపభూయిష్టంగా వున్నందున దీనిపై దర్యాప్తు జరిపి, 1974 మార్చిలో సొసైటీని మూసివేసి, జూన్ 15 తేదీనుండి దాని కార్యకలాపాలను జిల్లా కలెక్టరుకు అప్పగించారు.

మార్కెటింగ్ సొసైటీ వ్యవహారాలు యింత గజుబుజుగానికి బిజినెస్ మేనేజరు శ్రీ యస్. శేషావతారం, అధ్యక్షులు కృష్ణదాసు స్వామిరెడ్డి చేసిన నేరాలే ఎక్కువ కారణమని, అందుచేత వారిపై గ్రేవిఖిద్ అరెస్టు చేశ. వేర వరిశోధక శాఖచేత విచారణ జరిపించవలసిందిగా శాసనసభ ఎతిపక్ష నాయకులు శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ యస్. వెంకటరత్నం, ఎం.ఎల్.ఎ., శ్రీమతి పాముల్నివాటేరం, ఎం. ఎల్. ఎ., శ్రీ కె. నాగయ్య, ఎం. ఎల్. ఎ., వత్తిపాము పంచాయితీసమితి అధ్యక్షులు శ్రీ కె. నాగేశ్వరరావు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కన్వీనర్ కస్వీనరు శ్రీ జి. వెంకటేశ్వరరావు బాగాకు ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షులు శ్రీ డి. వీరయ్య ముఖ్యమంత్రికి సమర్పించిన మెమొరాండంలో విజ్ఞప్తి చేశారు

వారు యిలా తెలిపారు:

వ్యవసాయాలు పన్నుల్లో విమిత్తం లేకుండా, యూరియా అమ్మకం సరిపోనందిగా బిజినెస్ మేనేజరు అమ్మి గోడౌన్లు కిరాయికి అదికాలు యివ్వాడు 1974 నవంబరు, డిసెంబరు నెలలో గుంటూరు, నరసరావుపేట గోడౌన్ కీపర్లు దొంగ రశీదులు తయారు చేసి, అందులో నిల్వలు లేకపోయినా నిల్వలు సృష్టించినట్లు అయినవారికి.

అంతేకాదు, 1974-75 సంవత్సరంలో, అంతకు ముందు సంవత్సరంలో వలె కాకుండా, ఉండవు పిలవకుండా, లక్షరూపాయలు విలువచేసే క్రిమిసంహారక మందులను ప్రభుత్వ ఆదేశాలను విస్మరించి బజారు రేటుకు 5 శాతం ఎక్కువ పెట్టి ప్రైవేటు డీలర్ల వద్ద నుండి కొని, రైతాంగానికి అమ్మేశారు. దావివల్ల రైతాంగం ఎంతో నష్టపోయింది. తమవారి ప్రభుత్వం 50 శాతం సబ్సిడీ యిచ్చింది. ప్రైవేటు వర్తకులు వద్ద నుండి తక్కువ ధరకు కొన్నందువల్ల వచ్చిన లాభాన్ని, బిజినెస్ మేనేజరు, సొసైటీ అధ్యక్షులు పంచుకుంటున్నారు.

క్రిమిసంహారక మందులు కొనుగోలులో ప్రభుత్వ సబ్సిడీ రాకుండాను, కొన్ని కంపెనీలకు పూర్తి మొత్తాలు చెల్లించడంవల్ల సొసైటికి రు. 2.4 లక్షల నష్టం వచ్చింది. ఈవిధంగా చెల్లింది. అయా కంపెనీలవద్ద నుండి బిజినెస్ మేనేజరు పెద్ద మొత్తాలో కమిషన్లు తీసుకున్నారు.

బిజినెస్ మేనేజరు పెదనందిపాడు, పత్తిపల్లి గోడౌన్ కీపర్లతో కుమ్మక్కై 1973 మార్చిలో సుమారు రు.30 వేల విలువ చేసే క్రిమిసంహారక మందులు బ్లాక్ మార్కెట్లో అమ్మేశారు. బిజినెస్ మేనేజరు యిలు గోడౌను కీపర్లతోను, అటు సొసైటీ అధ్యక్షులితోను తమ్మక్కై అనేక నేరాలు చేశారు.

1972 లో నర్సరావుపేట ఎరువుల 15 శాతం, కొండ్లపల్లి ఎరువుల 25 శాతం తేలాయింద వలసిందిగా జిల్లా కలెక్టరు అనుమతి యివ్వగా, అధ్యక్షులు 50 శాతం ఎరువులను నర్సిపట్టు కారీచేశారు.

1971 లో ఆర్. కోటేశ్వరరావు అనే గురజాల గోడౌన్ కీపరు ఎరువుల దొంగిలించినందుకు వప్పించడు చేయబడ్డారు.

గుంటూరు గోడౌన్ కీపరు 1973 వ సంవత్సరంలో రవ్వ, మైదాలు కల్తీ చేసినందుకు గుంటూరు మున్సిపాలిటీ ఫుడ్ ఇన్స్పెక్టరు కేసుపెట్టగా శిక్షపడింది.

ఇదే గోడౌన్ కీపరు బియ్యం అమ్మకాల్లో రు. 2,600 లు దుర్వినియోగం చేసినట్లు కేసు పెట్టబడింది. అయితే యీ మొత్తాలను రికవరీ చేయడానికిగాని, గోడౌన్ కీపరు పై వర్గగాని తీసుకోలేదు.

ఇదేవిధంగా అనేక దుర్మార్గాలకు, నుర్వ్యయాలకు బిజినెస్ మేనేజరు, అధ్యక్షులు ఒడిగట్టి సొసైటికి తీవ్రనష్టం కలిగించారని వారు తెలిపారు.

సెప్రెస్

(1 వ పేజీ తరువాయి)

వర్సించారు.

పోలియట్ వ్యాఖ్య

సైప్రెస్ అంతరంగిక వ్యవహారాల్లో గ్రీక్ ప్రభుత్వ జోక్యం పూర్తిగా వుందనీ, దీనివల్ల ఎర్పడే క్రీవ పరిణామాలకు గ్రీక్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వుందంటనీ పోలియట్ యూనియన్ నేటి రాత్రి ఒక ప్రకటనలో తెలియజేసింది.

సైప్రెస్లో తుర్కులపాలు గ్రీక్ సైనిక ప్రభుత్వానిది పూర్తి బాధ్యత అనీ, గ్రీక్ సైనిక ప్రభుత్వం బాధ్య రాజ్య సమితి ప్రణాళికను అన్ని దేశాలు గుర్తించిన అంతర్జాతీయ న్యాయసూత్రాలను కాలరాచి వేసింపే పోలియట్ వార్తాసంస్థ తెలియజేసింది.

ఐ.రా.స. దళాల తరలింపు

నవదీప్యతుదైన సైప్రెస్ అధ్యక్షులు మకారియోస్ విన్నాతి వాయిస్య సైప్రెస్లో ఐరా దళాలను పంపిన బ్రిటిష్ అధికారులతో మాట్లాడాలని ఐరా కోరారు తెలిపారు.

పాపోస్ పట్టణంలోని బ్రిటిష్ డిస్ట్రిక్టు కమాండరు ఆర్మీ విషయం చూశారని, కాని తిరుగుబాటు సైనికులు అయన తలిపోయి నట్లు ప్రకటించారని తెలిపారని ఐ. రా. స. వర్గాలు తెలిపాయి.

ఐ. రా. స. ఉన్నతాధికారులతో సమావేశం ఏర్పాటు చెయ్యవలసిందిగా సైప్రస్లోని బ్రిటిష్ అధికారి మకారియోస్ అడిగారని ఐ. రా. స. కార్యాలయంలోని బ్రిటిష్ అధికారి తెలిపారు. ఇహానా అయన ఏ సురక్షితంగా అక్కడినుండి వెళ్లిపోయేందుకు ఏర్పాటు చెయ్యమని కోరడానికి అయి వుండుంటాని అన్నారు.

సైప్రెస్లో ఉన్న ఐదారు దళాలలోని ఎనిమిదివేలాం సైనికులలో బ్రిటిష్వి సికులు కూడా వున్నారు.

అ సమావారం తమకు బహాన, బ్రిటిష్ వర్గాలద్వారా అందినట్లు వారు తెలిపారు.

వెంటనే భద్రతా సంమ సమావేశం యేర్పాటు చేయవలసిందిగా మకారియోస్ కోరినట్లు ఐ. రా. స. వర్గాలనుండి తమకు వార్త అందినదని ఐ.రా.స. లోని సైప్రెస్ రాయబారి తెలిపారు.

నికోసియా రేడియోలో సైప్రెస్ ప్రజలకు మకారియోస్ విజ్ఞప్తి

అధ్యక్ష భవనంపై తాము దాడిలో మకారియోస్ తప్పించుకోగలిగారు. ప్రజలు చిన కొద్దిపేపటికి, సైప్రెస్ ప్రజలను ఉద్దేశించి మకారియోస్ చేసిన ప్రకటన రేడియోలో ప్రసారం అయింది.

సైప్రెస్ రేడియోను సాయుధ తిరుగుబాటు సైనికులు స్వాధీనం చేసుకున్న వెనువెంటనే నికోసియా కాలమ్ సైప్రెస్ కొత్త అధ్యక్షుడని ప్రకటించుకున్నారు.

తర్వాత కొద్దిపేపటికి, "స్వతంత్ర సైప్రెస్ రేడియో కేంద్రంనుండి "ఎథెన్స్ సైనికులారా నన్ను పదవీచ్యుతుణ్ణి చేయడం ధ్యేయంగా పెట్టుకుంది. కాని వాడు విఫలమయ్యాడు. సైనికులారా జరిపిన తిరుగుబాటు విజయవంతంకాదు.

ఇంతకూ వాడు పాల్పడిన విజయం సైప్రెస్ గ్రీస్, కాన్డింగు కార్పొరేషన్ స్వాధీనం చేసుకోడం మాత్రమే.

"వాడు దీర్ఘకాలంగా నన్ను పట్టుకోవాలని ప్రయత్నిస్తున్నాడు, అయినాడు వాడు సైప్రెస్ను, సైప్రెస్ ప్రజలను విధ్వంసం చెయ్యాలని నిర్ణయించుకున్నాడు, కాని వాడు విజయం సాధించలేదు. కాని వాడు సైప్రెస్ ప్రజల ప్రతిష్టకు పోరాటాన్ని ఎదుర్కొనవలసి వుంది."

అయన కంఠం ఉద్వేగంతో ఒణికింది. "తన వెనుక ప్రజలందరూ సమీకృతులు కావలసివుంటగాను, పవిత్రమైన ప్రతిష్టకు పోరాటాన్ని కొనసాగించి, స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవలసిందిగా మకారియోస్ విజ్ఞప్తి చేశారు.

"స్వాతంత్ర్యం వర్ధిల్లాలి! సైప్రెస్ వర్ధిల్లాలి" అని మకారియోస్ ప్రసంగాన్ని ముగించారు.

నాయంకాలం చీకటిపడే సమయానికి, 11 గంటల తర్వాత, నికోసియాలో కాల్పులు విరమణపాటికు చేసుకున్నాయి కాని ప్రజలు బయటకి రావద్దని పోలీసులు హెచ్చరిక చేయవలసి వచ్చింది.

పోలీసులు ఉపయోగించే మార్గమే అందులేక్కులు, సైనికవాహనాలు కనబడ్డాయి. గ్రీకు దేశంలో దక్షిణ, అగ్నేయ ప్రాంతాలలో బ్రిటిష్ స్థావరాలలో సైనికులను, వారి కుటుంబాలను, "పారిపోయి" పట్టుబడకుండా వుండేందుకు, యిళ్ళలోనే వుండి పోవలసిందిగా తెలియజేశారు.

గంధరగోళ పరిస్థితి తొలగిపోయేవరకు, నికోసియాలోని కార్యాలయంలోనివారినికూడా యిళ్ళలోనే వుండిపోవలసిందిగా కోరారు.

మకారియోస్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా తిరుగుబాటు ముగ్గురువేసిన సైనికబృందాలు పీయంలో తుడుగుతుండగా సుమారు 200 సంవత్సరాల క్రితం నిర్మించిన జైళ్ళలో బంధించారు.

కొమ్మన్ ప్రకటన

సైప్రెస్, గ్రీసును ఏకీకృతం చెయ్యడం, సైన్యానికి, ప్రజలకు మధ్య సమ్మోదాలను ఎర్పాటు చేసేందుకు తమ ప్రభుత్వం తర్యత్న తీసుకుంటుందని కామన్వెల్త్ అధ్యక్షుడు కామన్ రేడియోలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

"బాధ్యతా రహితమైన భుట్టో ప్రకటనలు"

విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్ విమర్శ

బారతను దూషిస్తూ పాక్ ప్రధాన మంత్రి భుట్టో చేస్తున్న ప్రసంగాలు బాధ్యతా రహితంగానూ, అందోళన కలిగించేవిగానూ" వున్నాయని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ యిక్కడ ప్రకటించారు.

"సిమ్లా ఒప్పందం మేరకు ఇటువంటి బాధ్యతారహితమైన ప్రకటనలు చేయటాన్ని భుట్టో విరమించ గలరని మేము భావిస్తున్నాము" అని అయనన్నారు.

గత రాత్రి స్థానిక లైన్స్ క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ అయన పై విధంగా అన్నారు.

కాశ్మీర్, అప్పచిస్తాన్లలోని రాజకీయ పరిణామాలతో బారత్ జరపిన అణుపరీక్షను ముడిపెడుతూ ఇటీవల భుట్టో చేసిన ప్రకటన పాక్ ప్రజలను తప్పుత్రోవ పట్టించేందుకు పుట్టిన సంతతిడిందని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

"ఒక దేశ ప్రధాన మంత్రిగా యిలు పంటి ప్రకటనలు చేయటం దాయ్యతా రహితం. అయిన ప్రకటనలలో ఏ మాత్రం వాస్తవం లేదు" అని అయన చెప్పారు.

శాంతియుత ప్రయోజనాలకోసం బారత్ జరిపిన అణు పరీక్షను వ్యతిరేకంగా పెంటో, కోవటం జరుగుతుందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

గోను జరిగిన ఈ సమావేశానికి పార్లమెంటు సభ్యులు శ్రీ యమదండావతి (బోక) అధ్యక్షత వహించారు.

రాష్ట్రపతి ఎన్నిక

రాజ్ నారాయణ్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 16

రాష్ట్రపతి పదవికి జరుగనున్న ఎన్నికలో శ్రీ వరాహగిరి వ్యతిరేకంగా ప్రతిపక్ష పార్టీల అభ్యర్థి పుందగలడన్న నమ్మకం తనకు లేదని సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ రాజ్ నారాయణ్ నేడిక్కడ అన్నారు.

అయితే రాష్ట్రపతి పదవికి మా అభ్యర్థి పున్నాడు అని అయన పత్రికల వారికి చెప్పారు.

రగిన సమయంలో మా అభ్యర్థి పేరును ప్రకటిస్తాము. నిన్న జరిగిన ప్రతిపక్ష పార్టీల సమావేశంలో రాష్ట్రపతి పదవికి పోటీ లేకుండా పుండటాన్ని అనుమతించబూడదని నిర్ణయించడం జరిగిందని అయన చెప్పారు.

ఉప రాష్ట్రపతి పదవికి కూడా ప్రతిపక్ష పార్టీలు ఒక అభ్యర్థిని పోటీ పెడతాయని అయనన్నారు.

ఢి

నూతన వ్యవస్థకు మార్గం చూపాలి

కృష్ణాజిల్లా అరసం మహాసభలో రచయితలకు శ్రీ వై. విజయకుమార్ సూచన

విజయవాడ, జులై 15

"రచయితలు సమాజంలోని వర్గ వైరుధ్యాలను, అసంతృప్తులను ఆవిర్భావం చేయడంతోపాటు నూతన వ్యవస్థకు మార్గం చూపాలి. కార్మికవర్గ పక్షపాతంతో రచనలు చేయడంద్వారా వర్గ పోరాట దైర్ఘ్యాన్ని సామాజిక చైతన్యంగా మార్చేందుకు కృషి చేయడమే నేటి అత్యుదయ రచయితల కర్తవ్యం కావాలి." అని ప్రముఖ మార్క్సిస్టు మేధావి శ్రీ వై. విజయకుమార్ అన్నారు.

కృష్ణాజిల్లా అ. ర. సం. ద్వితీయ మహాసభల సందర్భంగా విప్లవ రాత్రి ఏర్పాటైన బహిరంగసభలో ప్రసంగిస్తూ "నిత్య జీవితంలోంచి వాస్తవాన్ని గ్రహించి అనాటి సమాజంలోని రుగ్మతలూ, వ్యత్యాసాలనూ సునిశితంగా వ్యక్తీకరించిన కారణంగానే అనాటి పరిస్థితులలో అభ్యుదయ రచయితలే! వారి రచనలు అనాటి సమాజాన్ని మార్చడానికి దోహదం చేశాయి కూడా! కాని దోపిడీ వ్యవస్థను నిర్మూలించేందుకు తోడ్పడలేక పోయాయి" అని అన్నాడు.

కాస్త్రీయంగా సమాజాభివృద్ధి నియమాలను నిర్దేశించి, దోపిడీ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించాలన్నదే మార్క్సిస్టు లెనిన్ సిద్ధాంతం. ఈ నాడు మనకుంది. దోపిడీకి తావులేని పోషణను వ్యవస్థను నెలకొల్పేందుకు ఆ సిద్ధాంత పరిజ్ఞాన చైతన్యంతో రచనలు చేసి ఆ చైతన్యాన్ని సామాజిక చైతన్యంగా మార్చేందుకు కృషి చేయడమే నేటి అత్యుదయ రచయితల కర్తవ్యం కావాలి."

ప్రజాకవి మద్దూరి రామిరెడ్డి "ఇంక్విలాబ్" గేయాన్ని శ్రీ అద్దేపల్లి గానం చేయడంతో ప్రారంభమైన బహిరంగసభకు మాతనంగా ఎన్నికైన కృష్ణాజిల్లా అ. ర. సం. అధ్యక్షులు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ అ. ర. సం. కార్యదర్శి శ్రీ ఏటుకూరి ప్రసాద్ ప్రసంగిస్తూ రచయితలు తమ రచనలను శ్రామిక జన బాహుళ్యం మధ్యకు తీసుకువెళ్ళాలనీ, అధ్యయనం కొనసాగిస్తూ సిద్ధాంతం, ఆచరణల సమన్వయాన్ని గుర్తించాలనీ అన్నారు.

అత్యుదయ కవి శ్రీ గజ్జెల మల్లారెడ్డి ప్రసంగిస్తూ "ప్రజాస్వామ్యం మునుగులో ఈ మహాసంగ్రామం పేరుకు పోయిన చెత్తా, చెదారాన్ని అత్యుదయం నూడ్చేయగలదా? అయితే ఈ నామ మాత్రపు ప్రజాస్వామ్యాన్ని సైతం దిగమింగి కొందరి వ్యక్తుల ప్రాపాల్యంలో నియంతృత్వం నెలకొల్పాలనే కక్షతుతకు వ్యతిరేకంగా అభ్యుదయ కవులు తమ పదునైన కలాలను ఎక్కుపెడతారు. సర్వజీవులనూ నాన పసమాజ విప్లవకారులైన శ్రామిక జనానికి ఉపయోగ పడేలా చేయడం అభ్యుదయ రచయితల ధ్యేయం కావాలి" అన్నారు.

